


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 25 జనవరి 2026 పేజీలు 06




# ‘టికెట్’ టెన్షన్

- అన్ని పార్టీల్లోనూ టికెట్ల కోసం తీవ్ర పోటీ
- బి ఫామ్ నాకే అంటూ ప్రచారంలో నాయకులు
- టికెట్ రాకుంటే పార్టీ మారేందుకు సిద్ధం



**మంచిర్యాల ,సూర్య మేజర్ న్యూస్ :**

ఎన్నికల షెడ్యూల్ విడుదల కానప్పటికీ, పార్టీలు అభ్యర్థులను ఖరారు చేయనప్పటికీ. నాయకులు ప్రచారంలోకి దిగారు.నాయకులు ఆయా డివిజన్లలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. చాలా డివిజన్లలో కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ అభ్యర్థులు తమకు సెంటిమెంట్గా ఆలయాల్లో పూజలు చేసి, కలిసొచ్చిన ఇండ్లకు వెళ్లి ప్రచారం చేస్తున్నారు . తమకు టికెట్ గ్యారంటీ అనుకున్న అభ్యర్థులు ఆయా పార్టీల కండువాలు, ప్రచార సామగ్రితో ప్రచారం చేయగా, మరికొందరు నేరుగా ప్రచారం చేపట్టారు. కొన్ని డివిజన్లలో కాంగ్రెస్, బీజేపీల నుంచి ఒకరికి మించి ఆయా పార్టీల కండువాలతో ప్రచారం చేస్తుండడంతో, ఇంతకు టికెట్ ఎవరికి వస్తుందో అని డివిజన్ వాసులు చర్చించుకొన్నారు.

## పార్టీలో పట్టు, ప్రజల్లో మంచి పేరున్న వారికే అవకాశాలు....

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహులకు ‘టికెట్’ టెన్షన్ పట్టుకుంది. ప్రధాన పార్టీల నుంచి టికెట్ ఆశలు పెట్టుకున్న వారిలో కొందరికి రిజర్వేషన్ కలిసి రాకపోవడంతో తీవ్ర నిరాశ చెందుతున్నారు. మరికొందరికి పోటీ తీవ్రస్థాయిలో ఉండడంతో టికెట్ ఎవరికి వస్తుందోననే ఆందోళనలో ఉన్నారు. పక్క వార్డులోకి మారే ప్రయత్నం చేస్తున్నా.. పార్టీ నాయకత్వం వారిని కట్టడి చేస్తున్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో ఎక్కువ మందికి టికెట్ల టెన్షన్ పట్టుకుందని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉంది. సమీకరణాలు, పార్టీలో పట్టు, ప్రజల్లో మంచి పేరున్న వారికే అవకాశాలు ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నారు. కానీ పార్టీని నమ్ముకుని ఉన్న వాళ్లకే ప్రాధాన్యం ఇవ్వాలని కార్యకర్తలు పట్టుపడుతుండడంతో కొన్నిచోట్ల మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది.

పార్టీ మారే నాయకులకు చర్చల ద్వారా బుజ్జగింపు

## రిజర్వేషన్లు మారడంతో చాలామంది పోటీ చేసే అవకాశం కోల్పోయారు

టికెట్ కన్ఫామ్ కాకుంటే నేడో రేపో పార్టీ మారెందుకు రెడీ అవుతున్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన నాయకులకు టికెట్లు దక్కే అవకాశాలు లేనట్లు తెలిసింది. టికెట్లు రానివారు కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచేందుకు సిద్ధం అవుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల విషయమై కాంగ్రెస్ పార్టీ పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కడా రెబల్స్ బరిలో నిలవకుండా ఇప్పటి నుంచే వ్యూహరచన చేస్తోంది. నోటిఫికేషన్ విడుదల కాగానే సర్వేలు, ఇతర సమాచార సేకరణ ద్వారా బలమైన అభ్యర్థులను బరిలోకి దింపాలని నిర్ణయించింది. వార్డుకు నలుగురైదుగురు చొప్పున ఆశావహులు ఉండడంతో ఎవరికి టికెట్ ఇచ్చినా మిగిలిన వారిలో అసంతృప్తి వ్యక్తమయ్యే అవకాశం ఉంది. ఇందులో కొందరు పార్టీ, నాయకుడిపై అభిమానంతో మిన్నకున్నా.. మిగతా వారు సత్తా చాటాలనే ఉద్దేశంతో రెబల్గా బరిలో నిలిచే ప్రమాదం ఉంది. ఇలాంటివారిని ముందుగానే గుర్తించి చర్చల ద్వారా బుజ్జగించాలని ఆయా పార్టీలు భావిస్తోన్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు.

---

చెన్నూర్ మున్సిపాలిటీకి

# స్వాగతం తోరణం

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

- రూ.50 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు - జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలతో పనులు - ప్రజల అభీష్టం మేరకు చెన్నూర్ పట్టణంలో ఆర్ టి సి డిపో ఏర్పాటుకు చర్యలు - చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజా ప్రయోజనార్ధం అంతర్గత రహదారులు




చెన్నూర్ మున్సిపాలిటీ ప్రవేశ ప్రాంతం వద్ద స్వాగత తోరణం ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణలతో కలిసి 50 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో చేపట్టిన ఖమాన నిర్మాణం, 1 కోటి రూపాయల నగరాభివృద్ధి నిధులతో వివిధ వార్డుల్లో కల్వర్టుల నిర్మాణం, 50 లక్షల రూపాయలతో పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ పట్టణంలో దాదాపు 50 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, 50 లక్షల రూపాయలతో ఖమాన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మున్సిపాలిటీలో ప్రజల సౌకర్యార్థం స్మశాన వాటిక ఏర్పాటులో భాగంగా 1 ఎకరం విస్తీర్ణం గల భూమిని సేకరించి 1 కోటి 20 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రాంతాన్ని పార్క్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల అభీష్టం మేరకు చెన్నూర్ పట్టణంలో ఆర్ టి సి డిపో ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, పట్టణ ప్రజల కొరకు చెన్నూర్ నుండి హైదరాబాద్ కు బస్సు నడిపించడం జరుగుతుందని, ఉదయం 5 గంటలకు బస్సు ఏర్పాటు ప్రతిపాదన పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా...2లో )

# వ్యవసాయ పరికరాలతో రైతులకు సాగు సులభతరం

## మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

వ్యవసాయ సాగులో రైతులకు ఉపయోగకరమైన వ్యవసాయ పరికరాలతో సాగు సులభతరం అవుతుందని మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక ఫంక్షన్ హాల్లో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల ఏ ఎం సి చైర్మన్ పయ్యావుల పద్మ ముని, ఆత్మ బి ఎఫ్ ఏ సి ఛైర్మన్ సింగతి మురళి, సహాయ వ్యవసాయ సంచాలకులు మంచిర్యాల డివిజన్ ఎం.కృష్ణ లతో కలిసి అర్హులైన రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ లో భాగంగా ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా పథకాలను అమలు చేయడంతో పాటు వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంటలను కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో 35 లక్షల 31 వేల రూపాయల విలువైన 6 పవర్ టిల్లర్లు, 6 రోటవేటర్లు, 52 పవర్ స్ప్రేయర్లు, 16 బ్రష్ కట్టర్లను జిల్లాలోని దండేపల్లి, హాజీపూర్, లక్షెట్టిపేట మండలాలకు చెందిన 81 మంది అర్హులైన రైతులకు 16 లక్షల 24 వేల రూపాయల రాయితీతో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



---

సేంద్రియ ఎరువులతోనే


# భూసార రక్షణ

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ (జైనథ్), సూర్య మేజర్ న్యూస్**



రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వైపు రైతులు మొగ్గు చూపినప్పుడే భూసార రక్షణతో పాటు నాణ్యమైన దిగుబడులు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.శనివారం ఆయన జైనథ్ మండలం ఆడ గ్రామంలో నిర్వహిస్తున్న ఆర్గానిక్ (సేంద్రియ) ఎరువుల తయారీ కేంద్రాన్ని సందర్శించి, తయారీ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మితిమీరిన రసాయనాల వాడకం వల్ల భూమి నిస్సారమవడమే కాకుండా, పండించిన పంటలు ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి సిద్ధంగా లభించే వ్యర్థాలతో ఎరువులను తయారు చేసుకోవడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఎరువుల తయారీలో ఉపయోగిస్తున్న ముడి పదార్థాలు, కంపోస్టింగ్ ప్రక్రియ గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.సేంద్రియ ఎరువుల విశిష్టతను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించి, వారు స్వయంగా వీటిని తయారు చేసుకునేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి యూనిట్ల ఏర్పాటు ద్వారా స్థానిక మహిళా సంఘాలకు, యువతకు ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, మండల స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చెన్నూర్ మున్సిపాలిటీకి స్వాగతం తోరణం

**- రూ.50 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు- జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలతో పనులు - ప్రజల అభీష్టం మేరకు చెన్నూర్ పట్టణంలో ఆర్ టి సి డిపో ఏర్పాటుకు చర్యలు - చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజా ప్రయోజనార్థం అంతర్గత రహదారులు - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**







మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1 కోటి 50 లక్షల రూపాయలతో పనులు కొనసాగుతున్నాయని, 50 లక్షల రూపాయలతో ముదిరాజ్, 30 లక్షల రూపాయలతో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందని, 15 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో మెరుగు సంఘ భవనం ఏర్పాటుకు ప్రతిపాదనలు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజా ప్రయోజనార్ధం అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 250 బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, అమృత్ పథకంలో భాగంగా 30 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పనులు 50 శాతం పూర్తయ్యాయని, పనులు వేగవంతం చేసి ఇంటింటికీ నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టి పనులు కొనసాగుతున్నాయని, చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్ ద్వారా వీటిని వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా 24 కోట్ల రూపాయల టి ఎఫ్ ఐ డి సి, 4 కోట్ల రూపాయల డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులతోపాటు నగరాభివృద్ధి నిధులతో పనులు చేపట్టి చెన్నూర్ పట్టణాన్ని ఆధునీకరించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ, త్రాగునీటి సరఫరా కొరకు చర్యలు చేపడుతున్నామని, చెన్నూర్ పట్టణంలో 31 బోర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అమృత్ పథకం ద్వారా నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని కూరగాయల వీధి వ్యాపారుల కొరకు సమీకృత కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు కొనసాగుతున్నాయని, ఆసుపత్రికి అవసరమైన ఫర్నిచర్, పరికరాల కొరకు ఆర్డర్ చేయడం జరిగిందని, 1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో చెన్నూర్ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. కోటపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ఆశ్రమ పాఠశాల పనులు పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులచే ఫ్లాష్ మాబ్ ప్రదర్శన

**- రోడ్డు భద్రతా మాసోత్సవాలలో "అరవై అలైవ్" లో భాగంగా ఫ్లాష్ మాబ్ - అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించిన విద్యార్థులు - హెల్మెట్, రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నియమాలు, సెల్ఫోన్ డ్రైవింగ్ లాంటి వాటిపై అవగాహన - డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**



రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అరైవ్ అలైవ్ అనే కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతన పద్ధతులతో ప్రజలలో నేరుగా స్కూలు విద్యార్థులచే "ఫ్లాష్ మాబ్" అనే కార్యక్రమం ద్వారా చైతన్య పరచడం జరుగుతుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. జిల్లావ్యాప్తంగా పలు మండల కేంద్రాలలో మరియు స్థానిక కలెక్టర్ చౌరస్తా మరియు వినాయక చౌక్ నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థులైన చావర స్కూల్ అకాడమీ మరియు లిటిల్ స్టార్ స్కూల్ విద్యార్థుల చే అద్భుతమైన "ఫ్లాష్ మాబ్" ప్రదర్శన ద్వారా ప్రజలకు నేరుగా అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. విద్యార్థులు సెల్ఫోన్ డ్రైవింగ్ పై, హెల్మెట్ యొక్క ఆవశ్యకతపై, రోడ్డుపై పశువుల సంచరిస్తున్న సందర్భంలో జరుగుతున్న ప్రమాదాలపై, సిగ్నల్స్ మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహనతో కూడిన నృత్య ప్రదర్శన ద్వారా ప్రజలకు వాహనదారులకు నేరుగా చైతన్య పరచడం జరిగింది. ముఖ్యంగా యువత రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ లాంటివి చేయకుండా ఉండాలని విద్యార్థులచే అవగాహన కల్పించడం జరిగింది. జాతీయ రహదారులపై ప్రయాణించేటప్పుడు స్పీడ్ లిమిట్ ఉన్న ప్రదేశాలలో వేగ నియంత్రణ చేయాలని అదేవిధంగా సూచిక బోర్డులో ఉన్న ప్రదేశాలలో తప్పనిసరిగా అప్రమత్తతతో ఉంటూ వాహనాలను నడపాలని సూచించారు. ప్రజలకు నేరుగా జిల్లాలో మొట్టమొదటిసారిగా చిన్నారులచే ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమం చేపట్టడం మొదటిదని తెలిపారు. మొదటి అవగాహన కార్యక్రమం ఫ్లాష్ మాబ్ కార్యక్రమం కాగా ప్రజలు ఆసక్తిగా వీక్షించి, చిన్నారుల ప్రదర్శనకు తమ అభినందనలు తెలియజేస్తూ, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తామని ఫ్లాకార్డులతో తమ అంగీకారాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కర్రె స్వామి, ప్రేమ్ కుమార్, ప్రణయ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐలు దేవేందర్, మహేందర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






సూర్య పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన

## ఐటీడీఏ పిఓయువరాజ్ మార్మాట్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఉట్నూర్ మండలం ఐటిడిఏ కార్యాలయంలో పిఓ యువరాజ్ మార్మాట్ చేతులమీదుగా సూర్య క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. పిఓ మాట్లాడుతు పాత్రికేయుల పాత్ర సమాజంలో చాలా కీలకమైనది. సూర్య దిన పత్రిక ప్రజల పక్షాన్న ఎల్లప్పుడూ తోడుగా ఉంటుంది నిజాన్ని నిర్భయంగా రాసే



పత్రిక ఈ కార్యక్రమం. జాబ్స్ డిస్టిక్ మేనేజర్. నాగభూషణ సూర్య పేపర్ ఆదిలాబాద్ జిల్లా ఆర్.సి. ముస్కు విజయ్ రెడ్డి ఉట్నూర్ డివిజన్ రీపోటర్ రాథోడ్. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సాత్మోరీ అంగన్‌వాడీ కేంద్రంలో

## పిల్లలకు యూనిఫామ్ పంపిణీ

**సిరికొండ, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల లోని లచ్చింపూర్ బి గ్రామపంచాయతీ పరిధిలోని సాత్మోరి గ్రామంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో లచ్చింపూర్--బి సర్పంచ్ కుమరం దీపక్ అంగన్‌వాడీ పిల్లలకు ప్రభుత్వం అందజేసిన




యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో శుభ్రత, శైలి అలవాట్లు పెంపొందించడంతో పాటు విద్యలో ముందుకు సాగేందుకు యూనిఫాంలు సహాయపడతాయని, గ్రామీణ బాలల అభివృద్ధిలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ, టీచర్ సహాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సన్మానం

**లక్షెట్టిపేట, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎస్సై-2 రామయ్య తో పాటు ఏఎస్సై సుధాకర్ లను లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి ఎస్సై గోపతి సురేష్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని కానీ మనం చేసే పనితో విధులు నిర్వహించినచోట గుర్తింపు లభిస్తుందన్నారు.



ఇంతకాలం సుమారు రెండు సంవత్సరాలకు పైగా ఎస్సై2 గా విధులు నిర్వహించిన రామయ్య అదేవిధంగా ఏఎస్సైగా 10 నెలల పాటు విధులు చేపట్టిన సుధాకర్ చేసిన సేవలు మరువలేని అన్నారు విధుల్లో భాగంగా ఏ పని చెప్పినా కాదు అనకుండా క్రమశిక్షణతో అంకితభావంతో సిబ్బందితో మమేకమై వాళ్ళకు అప్పగించిన విధులను చేపట్టారని అందరూ వీరిద్దరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు అనంతరం ఇద్దరు ఉద్యోగులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి ఎస్సై తహసియుద్దీన్, జన్నారం ఎస్సై అనూష, ఏఎస్సై అన్వర్, హెడ్ కానిస్టేబుల్ కొట్టే తిరుపతి, మురళి, లింగారెడ్డి, రాజేందర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థాయిలో నిలవాలి .. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్








**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, అందరికీ ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా షెడ్యూల్ట్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. బాలికలను రక్షిద్దాం – బాలికలను చదివిద్దాం కార్యక్రమంలో భాగంగా బాలికల సంరక్షణ కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని, బాలికలకు అవకాశం ఇస్తే అన్ని రంగాలలో అద్భుతంగా ఆకాశాన్ని అందుకుంటారని అన్నారు. భ్రూణహత్యల నివారణ, బాల్యవివాహాల నియంత్రణ చర్యల ద్వారా బాలికలను రక్షించుకొని అణిచివేతకు గురి కాకుండా ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని, బాలికలకు జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి హక్కు, భాగస్వామ్య హక్కు లాంటి ఎన్నో హక్కులను కల్పించడం జరిగిందని తెలిపారు. బాలికల రక్షణ కొరకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్ళాలని తెలిపారు. బేటి బచావో – బేటి పడావో ద్వారా భ్రూణహత్యలను నియంత్రించి ఆడపిల్లల లింగ నిష్పత్తిని పెంచడం జరిగిందని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా తెలంగాణలో బాలిక విద్యను ప్రోత్సహించడంతో పాటు పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా క్యాంటీన్లు, వివిధ వ్యాపారాలలో మహిళ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు.

బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ బాలికలు సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని, ప్రతి విషయంలో నైపుణ్యం పెంపొందించుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని తెలిపారు.అనంతరం జాతీయ బాలికల దినోత్సవం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. బేటి బచావో– భేటీ పడావో ప్రతిజ్ఞ చేశారు. చదువుతో పాటు క్రీడలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన బాలికలకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంగా గొర్రెల మందపైకి దూసుకొచ్చిన లారీ 18 గొర్రెలు మృతి, మరో 5 గొర్రెలకు తీవ్ర గాయాలు

**మందమర్రి, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్.**

అతి వేగంగా, అజాగ్రత్తగా లారీ గొర్ర మంద పైకి దూసుకెళ్లడంతో 18 గొర్రెలు మృతి చెందగా, గొర్రెల కళేబరాలతో జాతీయ రహదారి రక్త సిక్తం కాగా జంతు కలేబరాలతో, మాంసం ముద్దలతో జాతీయ రహదారి భయానకంగా మారింది. మందమర్రి జాతీయ రహదారి శివారులలోని అందుగుల పేట గ్రామపంచాయతీ పరిధిలో గల కోరేగట్టు ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు దాటుతున్న గొర్రెలపై మంచిర్యాల నుండి మందమర్రి వైపు అతివేగంగా, జాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వస్తున్న టిఎస్22 టీ 6939 లారీ ఢీ కొనడంతో పట్టణ మున్సిపల్ పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన గొర్రె కాపరులు అర్కటి మొండి,అర్కటి సదానందం,చిట్లవేణి మల్లయ్యలకు చెందిన మొత్తం 18 గొర్రెలు మృతి చెందాగా 5 గొర్రెల కాళ్లు పూర్తిగా విరిగాయి. ప్రమాద విషయం తెలుసుకున్న మందమరి ఎస్సై జి నరేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన గొర్రెలను తక్షణమే చికిత్స అందించడంతో పాటు, అర్కటి మొండి ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ ఆకుల శంకర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మందమరి ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.



# 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ కె.హరిత

**కాగజ్‌నగర్,సూర్య మేజర్ న్యూస్ :**



వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామంలో గల తెలంగాణ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మెనూ పట్టిక, విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, ఆహారం తయారీకి వినియోగించే కూరగాయలు, నిత్యవసర సరుకుల నాణ్యత పరిశీలించి పాఠశాల ప్రిన్సిపల్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వంటశాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలను పాటించాలని తెలిపారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలని, పాఠశాల పరిసరాలలో పరిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. తరగతి గదులను సందర్శించి విద్యా బోధన విధానం, మెనూ ప్రకారం భోజనం అమలు అంశాలపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులు గైర్హాజరు లేకుండా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అందించవలసిన పండ్లు అందించకపోవడంపై సంక్షేమ అధికారిని అడుగగా సంబంధిత గుత్తేదారు సరఫరా చేయడం లేదని తెలపడంతో సదరు గుత్తేదారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన పండ్లను సరఫరా చేయాలని, సంబంధిత సమాచారాన్ని తనకు అందించాలని ఆదేశించారు. గురుకులానికి ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులతో అంచనా ప్రతిపాదనల రూపొందించి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పంచాయితీల అభివృద్ధిలో సర్పంచ్ లదే ప్రధాన భూమిక .. జిల్లా కలెక్టర్ కె. హరిత





**కాగజ్‌నగర్,జనవరి 24, సూర్య మేజర్ న్యూస్ :**

పంచాయితీల అభివృద్ధిలో సర్పంచ్ లదే ప్రధాన భూమిక అని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల మైనారిటీ సంక్షేమ పాఠశాలలో పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో కాగజ్ నగర్ డివిజన్‌లోని కాగజ్‌నగర్, దహెగాం,బెజ్జూర్,చింతలమానేపల్లి,కౌటాల మండలాలకు చెందిన సర్పంచ్ లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక పాత్ర అని, గ్రామాలలో నెలకొన్న సమస్యలపై సర్పంచ్ లకు పూర్తి అవగాహన ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలని, పంచాయితీలలో ఆదాయ వనరులు పెంచుకోవాలని, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు కనీస సౌకర్యాలు అందే విధంగా చూడాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఇందిరమ్మ ఇండ్లు పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయాలని, గ్రామాలలో రైతులు ఒకే రకమైన పంట మాత్రమే కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించి ఆర్థిక అభివృద్ధి చెందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంచాయితీ విధులు, అధికారాలు, ప్రజా సంక్షేమంపై అందిస్తున్న ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరి ప్రసాద్,5 మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, శిక్షకులు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం సర్పంచ్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**- గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పరిపాలన సాగించాలి - పూర్తయిన తొలిదశ నూతన సర్పంచుల శిక్షణా తరగతులు**

**- జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు**

**మందమర్రి, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్.**

గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు నిర్వహిస్తున్న తొలి దశ శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొలి దశలో 101 మందికి 5 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో మందమర్రి, చెన్నూర్, జైపూర్, హాజీపూర్, లక్షెట్టిపేట, భీమారం, మండలాలకు చెందిన సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో పరిపాలన సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానం అందించడం




జరుగుతుందని తెలిపారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ వారు రూపొందించిన కరదీపికలోని అన్ని అంశాలపై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందించడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ లు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వినియోగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ గ్రామాలను 100 శాతం అక్షరాస్యత సాధించేలా కృషి చేయాలని , గ్రామాల్లో నిరక్షరాస్యులైన వయోజనులు ప్రతి ఒక్కరు చదువు నేర్చుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. తమ గ్రామాల్లో అమలవుతున్న అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్ లదే అని, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక వ్యవస్థ, పాలన విధానాలు, నిబంధనలు, నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమని తెలిపారు. శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు, అధికారాలు, గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు -- అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ తయారీ, ఖాతాల నిర్వహణ, గ్రామ పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు, డిజిటల్ సర్వీసులు, ప్రజాసేవలో పారదర్శకత, బాధ్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమానత్వం, స్వచ్ఛ భారత్, హరిత హారం, పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రజలతో సంబంధాలు -- వినతులు, ఫిర్యాదుల పరిష్కారం, గ్రామస్థాయిలో నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పరిపాలన సాగించాలని అన్నారు. గ్రామ పాలనలో నూతన దృక్పథంతో ముందుకు సాగేందుకు శిక్షణ తోడ్పడుతుందని, సంబంధిత మండలాలకు చెందిన సర్పంచ్ లు నిర్ణీత తేదీ, సమయం, స్థలంలో తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని తెలిపారు. అనంతరం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి, మాస్టర్ ట్రైనర్, కొమ్మర సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్, సాయి వెంకట్ రెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపు రావు, వేదాల శ్రీనివాస్, బుగ్గరాం శ్రీనివాస్, సతీష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు అనిల్ కుమార్, వెంకటేష్, మహేష్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నరేందర్, పంచాయతీ కార్యదర్శులు సుమన్, నరేందర్, నాగరాజు, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది వెంకటేష్, ప్రజ్ఞ, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవన,పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**నేరడిగొండ జనవరి 24 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని బంధం రేగడి గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా 22 లక్షలతో వ్యయంతో గ్రామ పంచాయతీ భవనం మరియు మండల ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ 10 లక్షలతో పాటు పాఠశాలలో కిచెన్ షెడ్




4 లక్షల రూపాయలు వ్యయంతో నూతనంగా నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేశారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలను కూడా త్వరలోనే దశల వారీగా పూర్తి చేస్తానని అని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ టై, బెల్టు, పేస్ ఐడి కార్డులు విద్యార్థులకు అందించారు ఈకార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు,సందందిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడే గజేందర్ సమక్షంలో

### కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప సర్పంచ్‌లు

**నేరడిగొండ జనవరి 24 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని ఆరేపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పద్రం శ్రీకాంత్, యాపాల్ గూడ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పెందుర్ రమేష్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో సోనాల మండలం చింతల్ బోరి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త ఉన్నారు.ఈ కార్యక్రమంలో యాపాల్ గూడ సర్పంచ్ మండాడి క్రిష్ణ, కుంటాల బి సర్పంచ్ ఆత్రం గంగారాం, ఆరేపల్లి మాజీ సర్పంచ్ గంగా ప్రసాద్, కొరిటికల్ మాజీ సర్పంచ్ ఆత్రం నగేష్,మాజీ పాక్స్ చైర్మన్ మందుల రమేష్,మురళి గౌడ్,కపిల్ జాదవ్, రఘునాథ్,బానోత్ వసంత్ రావు,ప్రదీప్,భూచన్న,శంషోద్దిన్ తదితరులు ఉన్నారు.



## గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

# డి.ఎస్పి శ్రీనివాస్

**గుడిహత్నూర్ జనవరి 24 మేజర్ సూర్య న్యూస్:**




యువకులు గంజాయి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పి పోతారం శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉదయం నుండి మండల కేంద్రంలో 70 మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ అండ్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ సంరక్షణ నిర్వహించడానికి కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 108 ద్విచక్ర వాహనాలు 5 ఆటోలు ఒక మ్యాక్స్ వాహనాలను తాత్కాలికంగా స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ హెల్మెట్ ధరించి ప్రాణనష్టాన్ని తగ్గించాలన్నారు. గంజాయి నిర్మూలనకై ప్రత్యేకంగా ఆదిలాబాద్ నుండి నార్కోటిక్ జాగిలం రోమా తో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలో ప్రజలు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలన్నారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్నారు. గృహహింస చర్యలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. రాత్రి సమయంలో అనవసరంగా తిరగరాదన్నారు ఈవ్ టీజింగ్ మరియు మహిళలను వేధించడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు అంజమ్మ, బి ప్రణయ్ కుమార్, ప్రేమ్ కుమార్, రమేష్ బండారి రాజు, ఎస్సై లు ఇమ్రాన్, పూజ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైన్ కింద పడి

# యువకుడు మృతి

**కడెం,సూర్య మేజర్ న్యూస్:**

కడెం మండలంలోని మాసాయిపేట కు చెందిన దుర్గం వంశీకృష్ణ (17) బెల్లంపల్లిలోని ఓ హాస్టల్ లో ఉంటూ ఇంటర్ చదువుతున్నాడు.ఈ నేపథ్యంలో సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చాడు.అయితే మళ్ళీ తిరిగి ఈ నెల 21 న హాస్టల్ కు వెళ్తున్నానని చెప్పి వెళ్ళాడు.ఆయన హాస్టల్ కు వెల్లకపోగా ట్రైన్ కింద పడి మృతి చెందినట్లు వారి కుటుంబసభ్యులకు సమాచారం అందడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# జడ్‌డ్పిఎస్‌ఎస్ పాఠశాలలో

### ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

**పెంచికల్ పేట్, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్ :**

పెంచకల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనివారం జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య





అతిథిలుగా మండల విద్యాధికారి రమేష్ బాబు,లాయర్ గణపతి, గ్రామీణ బ్యాంకు మేనేజర్ గోపీ కిషోర్,కానిస్టేబుల్ శ్యాము పాల్గొనీ బాలికలకు చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, ఆర్థిక లావాదేవీలపైనా మరియు జాతీయ బాలిక దినోత్సవం ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల, ఉపాధ్యాయులు యాదగిరి, ఎస్.కె, భాషా గంగాభవాని, ఆత్మరాం, ఈశ్వర్ భారతి, ఉజ్వల, సంతోష్, సమ్మయ్య మొదలైనవారు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

# టై,బెల్టు,ఐడి కార్డు ల వితరణ

**సారంగాపూర్,జనవరి 24,సూర్య మెజర్ న్యూస్**

మండలంలోని చించోలి (బి) ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్టు ఐడి కార్డులను వితరణ చేసి సహృదయాన్ని చాటుకున్నారు,గ్రామానికి చెందిన తడక చంద్రశేఖర్,పాఠశాల ఉపాధ్యాయుల విన్నపం మేరకు తన సొంత ఖర్చులతో విద్యార్థులకు,టై,బెల్టు ఐడి కార్డులను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వన్నెల సాయన్న, ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ అలీ,మాజీ వీడీసీ అధ్యక్షులు పోశెట్టి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అహ్మద్ ముక్తార్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కుతో ప్రజాస్వామ్యం బలోపేతం-ఎమ్మార్వో భోజన్న

**లోకేశ్వరం,జనవరి24,సూర్య మేజర్ న్యూస్**

ఓటు హక్కు వినియోగంతోనే ప్రజాస్వామ్యం బలోపేతం,సమసమాజ నిర్మాణం సాధ్యమని తాహసిల్దార్ భోజన్న అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా ప్రభుత్వ పాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా సద్వినియోగం చేసుకోవాలని అది దేశ



ప్రగతి అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రకాంత్,డిటి రవీందర్ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు అరుణ,అధ్యాపక బృందం, గ్రామస్తులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**లక్షెట్టిపేట, జనవరి 25, సూర్య మేజర్ న్యూస్ :**

16 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేటలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహాత్మా సంతోష్ అధ్యక్షతన, రాజనీతి శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి జాతీయ ఓటరు దినోత్సవ అవగాహన ర్యాలీ, ఓటరు ప్రతిజ్ఞ మరియు విద్యార్థుల పోటీలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాలలో ప్రజాస్వామ్యంలో మహిళా ఓటర్ల పాత్ర అంశంపై విద్యార్థులకు వ్యాసరచన ,వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్షెట్టిపేట తహసిల్దార్ దిలీప్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు ఓటరు అవగాహన కలిగి ఉండటం ముఖ్యమని సూచించారు ప్రజాస్వామ్యానికి ఓటు ఒక బలం అని పేర్కొన్నారు. అనంతరం తహశీల్దార్ కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి సంధ్యారాణి, కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ టి సురేష్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

**కాగజ్నగర్, జనవరి 24,సూర్య మేజర్ న్యూస్:**

రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం కాగజ్ నగర్ పట్టణం లోని పేపర్ మిల్లు నందు కాగజ్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ నితికాపంత్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లతో కలిసి హాజరయ్యారు. పేపర్ మిల్లు కార్మికులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. దేశంలో గత సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో 1,07,000 మరణించగా, తెలంగాణ రాష్ట్రం నుండి సుమారు 8,000 మంది మరణించడం బాధాకరమైన విషయమని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించక వాహనాలు నడపడం లాంటి నిర్లక్ష్యాల వల్ల రోడ్డు ప్రమాదాలు మరింత ఎక్కువ అవుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియాలో రీల్స్ కోసం బైక్స్ పై సాహస కృత్యాలు చేసే వారిని పెట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదని, అలాంటివి ప్రజలు చూసిన ఎడల పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రస్తుతం దేశంలో రోడ్డు భద్రత చట్టాలు మరింత కఠినతరంగా ఉన్నాయని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యి జీవితాలను చిన్నభిన్నం చేసుకోవద్దని అన్నారు.సబ్ కలెక్టర్ మాట్లాడుతు. కార్మికులు, ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వ్యక్తిగత భద్రతతోనే రోడ్డు ప్రమాదాలను నివారించడం సులువైన మార్గమని అన్నారు. ఓవర్ లోడ్ తో ప్రయాణించే వాహనాలు లోడ్ ను తగ్గించుకోవాలని, పేపర్ మిల్ కార్మికులందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాగజనగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, ఎస్.పి.ఎం ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ అమరేంద్ర కుమార్ , జి.ఎం గిరి, ఎం.ఆర్.ఓ మధుకర్,ఎ.ఏం.వి.ఐ చంద్రశేఖర్, కాగజనగర్ పురపాలక కమిషనర్ తిరుపతి,సీఐలు ప్రేమ్‌కుమార్,కుమారస్వామి,ఎస్ఐ సుధాకర్,ఫ్యాక్టరీ కార్మికులు పాల్గొన్నారు.




### కస్తూర్బా పాఠశాలను సందర్శించిన
## ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రామచందర్

**పెంచికల్ పేట్, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్:**

ఎల్కపల్లి గ్రామ సర్పంచ్ భక్తు రామచందర్ శనివారం మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి, మౌలిక సదుపాయాలను పరిశీలించారు.పాఠశాలలో తరగతి గదులు, హాస్టల్ గదులు, వంటశాల మరియు స్టోర్ రూములను పరిశీలించి, ప్రిన్సిపాల్?తో పాఠశాల నిర్వహణ, విద్యార్థినుల సమస్యలపై చర్చించారు. విద్యార్థినులతో నేరుగా



మాట్లాడి వారి సందేహాలు తీర్చుకున్నారు.పిల్లల సంక్షేమం తమ ప్రధాన బాధ్యత అని సర్పంచ్ తెలిపారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మెరుగైన సౌకర్యాల కోసం అవసర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది సర్పంచ్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయులు,కార్యదర్శి చంద్రశేఖర్, బీజేపీ మండల నాయకులు ఘనపురం నగేష్, సీనియర్ మేటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఉత్తమ అధికారులు, ఉత్తమ ఉద్యోగుల ఎంపిక -సింగరేణి ఉత్తమ అధికారిగా వెంకటేష్,ఉత్తమ సింగరేణియన్‌గా సత్యనారాయణ..జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్.**

77వ గణతంత్ర దినోత్సవాన్ని (రిపబ్లిక్ డే) పురస్కరించుకొని అంకితభావంతో, క్రమశిక్షణతో, వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించినందుకు గాను ఏరియా ఉత్తమ అధికారిగా కాసిపేట 1 గని డిప్యూటీ మేనేజర్ ఎం వెంకటేష్, ఉత్తమ సింగరేణియన్‌గా కేకే ఓసిపి హెడ్ ఓవర్ మెన్ బత్తుల సత్యనారాయణ లు ఎంపికయ్యారని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్ మెంట్ లలో విధులు నిర్వహిస్తూ ప్రతిభ కనబరచిన ఉత్తమ అధికారులను, ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి స్థాయి ఉత్తమ అధికారి, ఉత్తమ సింగరేణియన్ లుగా ఎన్నికైన ఇద్దరూ ఈ నెల 26 న కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించే సెంట్రల్ ఫంక్షన్ లో సంస్థ సి&ఎండి డి కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం, ప్రశంసా పత్రం అంద చేయబడుతుందని తెలిపారు. అంతే కాకుండా పనిలో నిబద్ధత లేకుండా, బాధ్యతాయుత సేవలు, ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా విధులు నిర్వహించే ఉద్యోగులలో నుంచి మరో 10 మందిని ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఏరియా ఉత్తమ ఉద్యోగులను పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో రేపు నిర్వహించనున్న రిపబ్లిక్ వేడుకల్లో ఘనంగా సన్మానించి, బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిలో సిహెచ్ నర్సయ్య కోల్ కట్టర్ శాంతిఖని, మాటూరి రాజనర్సు సీనియర్ మైనింగ్ సర్దార్ శాంతిఖని, నాడెం సతీష్ కుమార్ ఎలక్ట్రిషన్ కాసిపేట 2 గని, మేకల కుమారస్వామి కోల్ కట్టర్ కాసిపేట 2 గని, లంక లక్ష్మణ్ కోల్ కట్టర్ కాసిపేట1 గని, గొలుసుల వెంకటేష్ జనరల్ అసిస్టెంట్ కాసిపేట1 గని, బడుగు సంపత్ రావు ఫిట్టర్ కేకే 5గని, బత్తిని రామన్న ట్రామర్ కేకే 5గని, కుర్రె రమేష్ ఈపీ ఆపరేటర్ కేకే ఓసిపి, దుర్గం రమేష్ కన్వేయర్ ఆపరేటర్ కేకే ఓసిపి లను ఎంపిక చేసినట్లు జిఎం తెలిపారు.

## చేతిపంపు బోరుకు మరమ్మత్తులు

**పెంచికల్ పేట్, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని ఎల్లూర్ గ్రామపంచాయతీ ఆరో వార్డు కొత్తగూడలో గత కొద్ది రోజులుగా చేతి పంపు బోరు బావి చెడిపోవడంతో ఈ సమస్యను తెలుసుకున్న వార్డు సభ్యులు, కాలనీవాసులు, సర్పంచ్ చప్పిడి రవీందర్ దృష్టికి తీసుకెళ్లగా, సర్పంచ్ తక్షణం స్పందించి పంచాయతీ సిబ్బంది సహాయంతో చేతిపంపు బోరుకు అవసర మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు కుకిడే రాజేశ్వర్, అరె సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షుడు చప్పిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా
## ఫిబ్రవరి 12న సమ్మె నోటీసు
### - అన్ని కార్మిక సంఘాలు కలిసి ఇచ్చిన సమ్మె పిలుపును విజయవంతం చెయ్యండి

**మందమర్రి, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్.**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపును




విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి కోరారు. ఈ మేరకు శనివారం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం ఎన్ రాధాకృష్ణ ను కలిసి సమ్మె నోటీస్ అందచేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్‌ల వలన కార్మికులకు తీవ్ర నష్టం జరగడమే కాకుండా, కార్మిక సంఘం ఏర్పాటు మొదలు కొని చివరకు సమ్మె చేయడానికి సైతం అనేక నిబంధనలను పెట్టుబడి దారులకు అనుకూలంగా తీసుకువచ్చారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం అనేది ఏ విధంగా నిర్ణయిస్తారో తెలియజేయకుండా ఫ్లోర్ వేజెస్ను పెట్టారని, కార్మికులు దాచుకునే పట్టు పైసలను రికవరీ లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. వీటన్నింటిని వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాలు కలిసి ఫిబ్రవరి 12న చేస్తున్న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జడల ప్రవీణ్, దెబ్బటి శ్రీనివాస్, నామని సురేష్, ఆర్గనైజర్ బాసబోయిన కుమారస్వామి, చైతన్య రెడ్డి, నాగవల్లి శ్రీధర్, దుర్గం రాంబాబు, అజయ్, శరణ్, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కమిషనర్ కు సమ్మె నోటీసు ఇచ్చిన
## మున్సిపల్ కార్మికులు

**కాగజ్నగర్, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్ :**

కాగజ్నగర్ పట్టణ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి శనివారం కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ శంకర్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం-20205ను ఉపసంహరించుకోవాలని, పేదలకు పనికి గ్యారంటీ కల్పిస్తున్న ఎంజైరేగా చట్టాన్ని కొనసాగించాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపుపై 2026 ఫిబ్రవరి 12న జరగనున్న ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనుటకు గాను కాగజ్నగర్ పట్టణ మున్సిపల్ కమిషనర్ బి తిరుపతికి సిఐటి ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు, కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించిన జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు 2025 ఫిబ్రవరి 12న ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. 2026 ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో జిల్లావ్యాప్తంగా మున్సిపల్ వర్కర్లు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు. సంజీవ్, మల్లేష్, రమేష్, నరసయ్య, ప్రకాష్, శారద, రమ, శోభ, శ్యామల, శ్రీను, రఫిక్, ప్రవీణ్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో కూడిన విద్యపై అవగాహన
### ... ఇందారం అంగన్వాడీలో ఈసిసిఈడే

**జైపూర్,జనవరి 24,సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం చిన్నారుల హర్షధ్వనులతో మార్మోగింది. బాల్య ప్రారంభ సంరక్షణ--విద్య దినోత్సవం (ఈసిసిఈ డే)ను అంగన్వాడీ సిబ్బంది శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఫయాజుద్దీన్, ఉప సర్పంచ్ ఎలుకటూరి శివ హాజరై చిన్నారులను ప్రోత్సహించారు. ఐటీడీఎస్ సూపర్వైజర్ కవిత అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ ఆటలతో కూడిన బోధన విధానం పిల్లలలో సహజమైన నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే ఫ్రీ స్కూల్ కార్యక్రమాల ద్వారా పిల్లలు భవిష్యత్తు విద్యకు సిద్ధమవుతారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన 14 మందిపై కేసు నమోదు.
### - మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు.- టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**




మున్సిపల్ ప్రదేశంలో స్థలాన్ని కబ్జా చేయాలనే దురుద్దేశంతో వడ్డెర కాలనీ చెందిన వ్యక్తులు ఆ ప్రాంతంలో వెళ్లి అక్రమంగా పనులు ప్రారంభించిన నేపథ్యంలో ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ కె నాగరాజు తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా కు యత్నించడంతో అడ్డుకోబడిన ప్రభుత్వ అధికారులకు పోలీసులపై తిరగబడి, వాగ్వాదానికి పాల్పడగా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కబ్జాకు సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం చర్యలు తప్పమన్నారు. వడ్డెర కాలనీ వాటర్ ట్యాంకు వద్ద అనుమతులు లేకుండా భూమి పూజలు చేసి మున్సిపాలిటీ స్థలాన్ని కబ్జాకు ప్రయత్నించిన నిందితులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి ర్యాపన్ నారాయణస్వామి మంజుల సాయిరాం దండుగుల తిమ్మయ్య చింత రెడ్డి మంజుల శ్రీనివాస్ కార్తీక్ ర్యాపన్ రవి మక్కల లక్ష్మణ్ దండగుల రాజేష్ మంజుల అనిల్ మంజుల కిషోర్ మంజుల చిన్న బాయి మంజుల పాపమ్మసాయన్నలు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ
### - ఆలయ నిర్మాణం గ్రామ ఐక్యతకు నిదర్శనం
### - ప్రజల సహకారంతో అభివృద్ధికి దోహదం
### - భూమిపూజతో గ్రామంలో పండుగ వాతావరణం

**సిరికొండ, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని జాకిర్‌గూడ గ్రామంలో గురువారం హనుమాన్ మందిర నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమిపూజ కార్యక్రమం జరిగింది. గ్రామ ప్రజల ఎన్నేళ్లుగా ఉన్న కోరిక నెరవేరుతుండటంతో వందలాది మంది పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం గ్రామ ప్రజల ఏకాభిప్రాయం, ఐక్యతకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ధార్మిక సంస్థలు, దేవాలయాలు



గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్ బోడ్డ దత్తు మాట్లాడుతూ గ్రామ ప్రజల సంపూర్ణ సహకారంతో హనుమాన్?మందిర నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఆలయం పూర్తయ్యాక గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు దోహదం అవుతుందని అన్నారు.గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గ్రామస్తులు దేవాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, ఆధ్యాత్మికంగా గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. భూమిపూజతో ఆలయ నిర్మాణం అధికారికంగా ప్రారంభమవడంతో జాకిర్?గూడలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోకల రాజు, గ్రామ పటేల్ కుమరం భీంరావ్, సర్పంచులు రాథోడ్ గణపతి, పట్టెపు లక్ష్మణ్, లక్ష్మీకాంత్, బండు పటేల్, కుమరం రావుజీ పటేల్, గోపిచంద్ పటేల్, మానిక్‌రావు నాయక్, కుమరం యాదవ్ రావు పాల్గొన్నారు. అలాగే పాండు, రఘురాం, మాధవ్ పటేల్, షేక్ ఇమామ్, మాజీ సర్పంచ్ అనిల్ కుమార్, తదితరులు హాజరయ్యారు.వార్డు సభ్యులు ఇమామ్, రామారావు, రాజేశ్వర్, సందీప్, షేక్, కంచం లక్ష్మణ్, ఉపసర్పంచులు బాదు పటేల్,భీంరావ్,కోసెరావ్,చిత్రు,సాయి జుంగాదిరావ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు దుస్తుల పంపిణీ

**లోకేశ్వరం,సూర్య మేజర్ న్యూసం :** మండలం భామ్ని(కె)గ్రామం అంగన్వాడి కేంద్రంలో శనివారం విద్యార్థులకు ఉచిత దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ షాపురం రాణి రాజు మాట్లాడుతూ.... పేద,మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్తహీనత,బుద్ధి మాంద్యం,బాలింత,శిశు మరణాలు తగ్గించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికారాన్ని అందిస్తున్నాయన్నారు. 04 సంవత్సరాల లోపు పిల్లలకు ఒత్తిడితో కూడిన చదువుల కోసం పాఠశాలలకు పంపవద్దని అమ్మ తర్వాత అమ్మ లాంటి ప్రేమ,ఆదరణ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే అంగన్వాడి కేంద్రాలకే పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విట్టల్,అంగన్వాడి టీచర్ ఫరానా, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## దళితులను వేధింపులకు గురి చేయవద్దు
### - భూ యజమానుల సమ్మతి లేకుండా వారి భూములను స్వాధీనం చేసుకునే హక్కు ఎవరికీ లేదు.
### - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

**నిర్మల్ ప్రతినిధి జనవరి 24, సూర్య మేజర్ న్యూస్.**

సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం సాయంత్రం పర్యటించారు. గ్రామంలోని దళితులకు చెందిన భూములను వారి ఇష్టానికి విరుద్ధంగా, బలవంతంగా తీసుకుంటున్నారన్న ఫిర్యాదులపై ఆయన గ్రామాన్ని సందర్శించి, భూ యజమానులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ యజమానుల సమ్మతి లేకుండా వారి భూములను స్వాధీనం చేసుకునే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించే అధికారం ఎవరికీ లేదని, దళితుల హక్కులకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం సహించదని అన్నారు. దళిత రైతులు స్వచ్ఛందంగా ఇచ్చినంత భూమిని మాత్రమే తీసుకోవాలని, వారి ఇష్టానికి విరుద్ధంగా బలవంతంగా భూములు స్వాధీనం చేసుకుంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో చట్టాన్ని చేతిలోకి తీసుకుని అనధికారికంగా దళితులను వేధింపులకు గురి చేయవద్దని సూచించారు. గ్రామంలో శాంతి భద్రతలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, అందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. గ్రామంలో సివిల్ రైట్స్ కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామస్తులకు చట్టాలు, హక్కులపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. దళితులను వేధింపులకు గురి చేయవద్దని, అలాంటి ఘటనలు చోటుచేసుకుంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయికిరణ్, ఆర్డీవో రత్న కళ్యాణి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి దయానంద్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ శంకర్, తహసిల్దార్ మల్లేష్, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్టిపిపిలో ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

**జైపూర్,జనవరి 24,సూర్య మేజర్ న్యూస్**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జైపూర్ ఎస్టిపిపి నుంచి నలుగురు ఉద్యోగులను ఉత్తములుగా ఎంపిక చేశారు. ఉత్తమ అధికారిగా జీఎం (పీసీఎస్) ఎం. మదన్మోహన్‌ను, ఉత్తమ సింగరేణియన్‌గా సీనియర్ అసిస్టెంట్ కె. శశిధర్‌ను ఎంపిక చేశారు. వీరికి జనవరి 26న కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో సింగరేణి సిఅండ్ఎండీ డి. కృష్ణభాస్కర్ , డైరెక్టర్ల చేతుల మీదుగా సన్మానం జరగనుంది.అదేవిధంగా ఎస్టిపిపిలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏ. సంతోష్ కుమార్, బి. తిరుపతిలను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి, జీఎం ఎం. నరసింహారావు సన్మానించనున్నారు.

## బ్యాంక్ చెక్ బుక్ దొరికితే ఇవ్వాలని విజ్ఞప్తి
### - చెక్ బుక్ పోగొట్టుకున్న బాధితుడు

**మందమర్రి, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్.**

ఎవరికైనా బ్యాంక్ చెక్ బుక్ దొరికితే ఇవ్వాలని పొరబాటున చెక్ బుక్ పోగొట్టుకున్న బాధితుడు విజ్ఞప్తి చేశాడు. పట్టణంలోని ఊరు మందమర్రి గ్రామానికి చెందిన అడబత్తుల అశోక్, తండ్రి పేరు మల్లయ్య అనే అతను తన వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ కు వచ్చి పొరబాటున తన బ్యాంక్ ఖాతా చెక్ బుక్ చేజార్చుకున్నారు. తన ద్విచక్ర వాహనం పై వెళ్తున్న క్రమంలో పాత బస్టాండ్ ప్రాంతంలో చెక్ బుక్ పోయినట్లు బాధితుడు తెలిపాడు. పట్టణంలోని కళ్యాణిఖని స్టేట్ బ్యాంక్ ఖాతాకు సంబందించిన చెక్ బుక్ అని, అందులో చెక్ నెంబర్ 933946 నుండి మొదలుకొని 934045 వరకు మొత్తం 99 చెక్కులు ఉన్నాయని తెలిపారు. ఎవరికైనా దొరికితే మానవతా దృక్పథంతో ఇవ్వాలని కోరారు. ఆ చెక్ బుక్ లోని చెక్కులు ఎవరైనా దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలకు గురవుతారని తెలిపారు. చెక్ బుక్ ఎవరికైన దొరికితే 9502242548 గల నెంబర్ కు చరవాణిలో సమాచారం అందించాలని కోరాడు.

## చదువుతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం - కాగజ్ నగర్ డీఎస్పీ వహీవద్దీన్

**కాగజ్నగర్, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్:**

చదువుతోనే ఉన్నత శిఖరాలు సాధ్యమని కాగజ్‌నగర్ డీఎస్పీ వహీవద్దీన్ అన్నారు. శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక అన్వర్ ఉర్దూ పాఠశాలలో అబిద్ అలీఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉర్దూ మీడియం 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సియాసత్ క్వశ్చన్ బ్యాంక్, ఎగ్జామ్ ప్యాడ్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, ఆటపాటలతో పాటు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి, తమ తల్లిదండ్రుల పేరు మాత్రమే కాకుండా సిర్పూర్ నియోజకవర్గానికి రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు అన్నారు. అలాగే గతంలో 10వ తరగతి ఉర్దూ మీడియం పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు కూడా అబిద్ అలీఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సియాసత్ క్వశ్చన్ బ్యాంక్‌లు అందజేయడం అభినందనీయమని తెలిపారు. విద్యరంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.మండలాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, మండలంలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి విజయాలు సాధించడం ద్వారా తమ గురువులకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శనం, తల్లిదండ్రుల సహకారం వల్ల మంచి



ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి లక్ష్యసాధనతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్,రూరల్ సీఐ కుమారస్వామి,అన్వర్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు ఆరిఫ్ ఉద్దీన్, ట్రస్ట్ జిల్లా ఇంచార్జ్ అబ్దుల్ జమీల్,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు తాటి రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రె కాపరులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మందమర్రి, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్.** అతి వేగంగా వచ్చిన లారీ ఢీ కొన్న ప్రమాదంలో 18 గొర్రెలు మృతి చెందిన ఘటనలో తీవ్రంగా నష్ట పోయిన గొర్రెల పెంపకం దారులకు భారీ ఆర్థిక నష్టం జరిగిందని, వీరిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ డిమాండ్ చేశారు. 18 గొర్రెలు మృతి చెంది మరో 10 గొర్రెలు తీవ్ర గాయాలు పాలైన సమాచారం తెలుసుకున్న వెంటనే ఆయన సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి ప్రమాదవ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్లపూర్ గ్రామానికి చెందిన గొర్రె కాపరులు అరుకటి మొండి, చిట్టవేన మల్లయ్య, అరుకటి సది లు తమ గొర్రెలను మేపేందుకు జాతీయ రహదారి దాటిస్తుండగా అతివేగంగా మద్యం మత్తులో మంచిర్యాల నుండి బెల్లంపల్లి వైపు లారీ నడిపి అందుగులపేట ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో లారీ అదుపు తప్పి గొర్రెల మందపై దూసుకు వెళ్లగా ఈ ఘటనలో 26 గొర్రెలు చెల్లా చెదురు కాగా ఈ ప్రమాదంలో 18 గొర్రెలు సంఘటనా స్థలంలో మృతి చెందాయని, మిగిలిన 8 గొర్రెలు తీవ్ర గాయాలతో చెల్లాచెదురు గా పడిపోయాయని తెలిపారు. గొర్రెలను మేపేందుకు రహదారి దాటిస్తుండగా మద్యం మత్తులో అజాగ్రత్తగా అతివేగంగా వాహనాన్ని నడిపి మద్యం మత్తులో డ్రైవర్ వీరంగం సృష్టించాడని, బాధిత గొర్రెల పెంపకం దారుల కుటుంబాలకు తీవ్ర ఆర్థిక నష్టం చేశాడని, వీటి విలువ లక్షల్లో ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలను పెంచుతూ వాటిని నమ్ముకొని ఉపాధి పొందుతున్న గొర్రెల కాపరులకు ప్రమాదం రూపంలో తీవ్ర నష్టం జరగడమే కాకుండా ఉపాధి కోల్పోయే ప్రమాదముందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో సుమారు 3 లక్షల మేర నష్టం వాటిల్లిందని, మానవతా దృక్పథంతో ఆలోచించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బాధిత గొర్రె కాపరులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గొర్రెల కాపరులుగా జీవనోపాధి పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఈ ప్రమాదంలో 18 గొర్రెలు మృతి చెందగా మరో 8 గొర్రెలు తీవ్ర గాయాల పాలయ్యి సుమారు 3 లక్షల మేర నష్టం వాటిల్లిందని, తమను రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఆదుకొని తగిన న్యాయం చేయాలని బాధితులు బోరున విలపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చెగొండ రాజన్న యాదవ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్, ఆర్కటి మొండి, అరుకటి రాజాలు, చిట్టవేణి మల్లయ్య యాదవ్, అరకటి సధి యాదవ్, యూత్ నాయకులు సాగర్ యాదవ్, చిట్టవేన కొమురన్న యాదవ్, కేశవైన సత్యనారాయణ యాదవ్, సంధనవేణి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.